క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌లో చేరిక

భువనగిరి : పట్టణానికి చెందిన దర్గాయి గణేష్ శుక్రవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ కోల్పుల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, వైస్ చైర్మన్ కిష్టయ్య, పార్టీ పట్టణ కమిటీఅధ్యక్ష, కార్యదర్శులు ఏవీ కిరణ్‌కుమార్, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి కౌన్సిలర్ జిట్టా వేణుగోపాల్ రెడ్డి, ఇట్టబోయిన గోపాల్, కందికొండ సహదేవ్, రాజశేఖర్, సుభాష్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీఓకు వినతి

చౌటుప్పల్ : ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో అమలు అయ్యే విధంగా సీఎం కేసీఆర్ బాధ్యత తీసుకోవాలని కోరుతూ ఎమ్మార్పీఎస్-టీఎస్ నాయకులు బొగ్గుల సాలయ్య, సుక్క సుదర్శన్‌లు శుక్రవారం ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

గుండాల : ప్రతిఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని సీడీపీఓ జ్యోత్స్న అన్నారు. మండంలంలోని మాసాన్‌పల్లి గ్రామంలో పోషణ అభియాన్ మాసోత్సవంలో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శుక్రవార పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చిరు ధాన్యాలు, తృణధాన్యాల ప్రాముఖ్యతను వివరించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో జ్యోత్స్న, సూపర్‌వైజర్ యాకుబాషాబేగం, పంచాయతీ కార్యదర్శి బాలలక్ష్మి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

భువనగిరిటౌన్ : మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. శుక్రవారం మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీఅధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుటు దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సింహ, కృష్ణ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

రూ.26వేల వేతనం ఇవ్వాలి

భువనగిరిటౌన్ : ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న స్వీపర్లకు కనీస వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ ఎదుట స్వీపర్లు చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో స్వీపర్స్ సంఘం సంఘం జిల్లా కౌసల్య , వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నిందితులను శిక్షించాలి

రామన్నపేట : మండలంలోని నిధానపల్లి గ్రామశివారులో ఆగస్టు 4న జరిగిన వానరాశి లింగయ్య హత్యకు సంబంధించిన నిందితులను గుర్తించి శిక్షించాలని మృతుడి భార్య సైదమ్మ, కుమారుడు మహేష్ కోరారు. శుక్రవారం వారు పోలీసు అధికారులను కలిశారు. హత్య జరిగి 50రోజులు గడుస్తున్నా నిందితులను గుర్తించక పోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు.

కంచనపల్లి సర్పంచ్‌గా లోడంగి సత్తయ్య

అడ్డగూడూరు : మండల పరిధిలోని కంచనపల్లి సర్పంచ్ పదవికి కుక్కునూరి జ్యోతి ఇటీవల రాజీనామా చేశారు. శుక్రవారం ఎంపీఓ ప్రేమలత కంచనపల్లి లో గ్రామ సమావేశం నిర్వహించి ఉపసర్పంచ్‌గా ఉన్న లోడంగి సత్తయ్యకు సర్పంచ్‌గా బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.

గోపాల్ రెడ్డికి సన్మానం

మోత్కూరు : మోత్కూరు జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయుడిగా బాధ్యతలు స్వీకరించిన తీపిరెడ్డి గోపాల్‌రెడ్డిని శుక్రవారం బీఆర్‌ఎస్ పార్టీ యూత్ ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ యూత్ అధ్యక్షుడు కంచర్ల క్రాంతికుమార్‌రెడ్డి, కౌన్సిలర్ కుమారస్వామి, వార్డు అధ్యక్షులు చేతరాశి వెంకన్న, శ్రీను, కూరెళ్ల రమేష్, కొండపల్లి స్వామి, సూర్య, నవీన్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

గుండాల : ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తెగి పడడంతో గేదె మృతి చెందిన సంఘటన మండలంలోని తుర్కలశాపురం గ్రామంలో గురువారం రాత్రి జరిగింది. గ్రామానికి చెందిన రైతు వీరబోయిన రాములు తన వ్యవసాయ బావి వద్ద గేదెలను కట్టి వేశాడు. కాగా రాత్రి సమయంలో వీచిన ఈదురు గాలులకు విద్యుత్ వైర్లు తెగి గేదెపై పడడంతో అక్కడికక్కడే గేదె మృతి చెందింది. నిరుపేద రైతుకు ప్రభుత్వం ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని ఆల్డా డైరెక్టర్ ఇమ్మడి దశరథ గుప్తా కోరారు.

రజకులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

బొమ్మలరామారం : రజకులపై అకారణంగా దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మండలంలోని చీకటిమామిడి గ్రామానికి చెందిన శ్రీ తిరుమల నాథ స్వామి రజక సంఘం అధ్యక్షుడు జూపల్లి జంగయ్య అన్నారు. మండలంలోని చీకటిమామిడిలో శుక్రవారం ప్రభుత్వ భూమిలో గల స్మశాన వాటికలో రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహిస్తుండగా గ్రామానికి చెందిన పలువురు ముదిరాజ్ కులస్తులు తమపై అకారణంగా దాడి చేశారన్నారు. దాడి చేసిన వారిపై చర్య తీసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాస రావుకు వినతిపత్రం అందజేశారు. ఎస్‌ఐ శ్రీనివాస్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో జూపల్లి చంద్రమౌళి, శ్రీకాంత్, భూములు, నర్సింహ, మహేష్, సాయిలు, వీరేశం, బాబు, మల్లయ్య, రాజయ్య పాల్గొన్నారు.

మురుగులో ఆలేరు

- మున్సిపాలిటీలో అస్తవ్యస్తంగా పారిశుద్ధ్యం
- ఇళ్ల మధ్యే నిలుస్తున్న మురుగునీరు
- దోమల నివారణకు చర్యలు శూన్యం
- రోగాల బారిన పడుతున్న జనం
- పట్టించుకోని అధికారులు

ఆలేరురూరల్ :ఆలేరు మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా తయారైంది. డ్రెయినేజీలు సరిగ్గా లేకపోవడంతో మురుగునీరు ఎక్కడికక్కడ నిలిచి పోవడంతో పాటు వివిధ కాలనీల్లో ఇళ్ల మధ్యే మురుగునీరు చేరి దోమల ఉధృతి పెరిగింది. మున్సిపల్ అధికారులు దోమల నివారణకు చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కాలనీలలో వారానికి ఒకసారి కూడా ఫాగింగ్ చేయడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. దోమల కారణంగా ప్రజలు మలేరియా, డెంగీ లాంటి జ్వరాల బారినపడి ఆస్పత్రుల పాలవుతున్నారు. వారం రోజుల్లో 140 మంది టైఫాయిడ్, 5 మందికి డెంగ్యూ, 143 మందికి మలేరియా బారిన పడినట్లు వైద్యాధికారులు చెబుతున్నారు. రోజుకు 250 నుంచి 370 మంది రోగులు ప్రభుత్వ ఆస్పత్రికి జ్వరంతో క్యూ కడుతుండడంతో ఒకే బెడ్‌పై ఇద్దరు రోగులను పడుకోబెట్టి చికిత్స అందిస్తున్నారు. రోగులకు తగ్గట్లుగా బెడ్లు లెకపోవడంతో రోగులకు ఇబ్బందులు తప్పడం లేదు.

రోడ్లపై పారుతున్న మురుగు

డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో మురుగు నీరంతా కాలనీల్లోని రోడ్లపై పారుతోంది. ఓపన్ ప్లాట్లలో వర్షపు నీరు చేరి దోమలకు, పందులకు ఆవాస కేంద్రాలుగా మారుతున్నాయి.కాంత్రినగర్, మైత్రికాలనీ, బీసీకాలనీ, ఆదర్శనగర్, వడ్డర బస్తీ, కాటమయ్యనగర్, మార్కెండేయకాలనీ, సిల్క్ నగర్, పోచ్చమ్మవాడ, పలు కాలనీలలో డ్రెయినేజీలు సరిగా లేకపోవడంతో నివాసాల మధ్య మురుగు నీరు నిలుస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి పారిశుద్ధ్యం మెరుగునకు చర్య తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



ఆదర్శనగర్‌లో ప్లాట్ల మధ్యలో నిలిచిన వర్షపు నీరు



పోచమ్మవాడలో...

దోమల బెడదను అరికట్టాలి



మున్సిపాలిటీలో దోమలు విజృంభిస్తున్నాయి. మురుగు కాల్వలు సరిగ్గా లేకపోవడంతో మురుగు నీరంతా రోడ్లపై పారుతోంది. అధికారులు స్పందించి దోమల బెడదను అరికట్టాలి. మురికి కాలువలు, చెత్త చెదారం ఉన్న చోట బ్లీచింగ్ చల్లాలని కోరుతున్నాం.

– కలకుంట్ల లోకేష్, ఆదర్శనగర్

సమస్యలు పరిష్కరించాలి



మున్సిపాలిటీ పరిధిలో విష జ్వరాలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలి. పారిశుద్ధ్యం అధ్వానంగా తయారవడంతో దోమల బెడద పెరిగింది. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నాం.

– చిరిగె శ్రీనివాస్, 11వ వార్డు, ఆలేరు

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే

చౌటుప్పల్ : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని నేలపట్ల, కుంట్లగూడెం గ్రామాల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. గ్రామాల్లో డ్రెయినేజీ, సీసీ రోడ్డు, గృహలక్ష్మి ఇంటి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మళ్లీ ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, సర్పంచ్‌లు చౌట వేణుగోపాల్, మిర్యాల పారిజాత గోపాల్, ఎంపీటీసీ తడక పారిజాత, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ కప్పల శ్రీనివాస్, ఉపసర్పంచ్ రంగం అంబాలు, నాయకులు కొత్త పర్వతాలు, ముప్పిడి శ్రీనివాస్, ఢిల్లీ మాధవరెడ్డి, బాలరాజు, యోగానందం, యాదయ్య, ఆంజనేయులు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

అడ్డగూడూరు : అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అన్నారు. శుక్రవారం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ దర్శనాల అంజయ్యల ఆధ్వర్యంలో కోటమర్తి గ్రామంలో ని వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సబ్బండ వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి అయోధ్య, పాశం విష్ణువర్ధన్, నరేష్, యాదగిరిరి, నర్సయ్య పాల్గొన్నారు.



గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

గుండాల : చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ తాండ్ర అమరావతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘం భవనంలో చేనేత సహకార సంఘం 30వ సాధారణ మహా సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేనేత సహకార సంఘం పాలక వర్గం 50 మందికి ఏపీజీవీబీ బ్యాంకులో ముద్ర రుణాలు అందించినట్లు తెలిపారు. 2022–23 సంవత్సరంలో సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన వార్షిక నివేదికను ఆమోదించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిందం వరలక్ష్మి, చేనేత సహకార సంఘం అధ్యక్షులు దుడుక ఉప్పలయ్య, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎం.డి.ఖలీల్, మోత్కూరు, గుండాల క్లస్టర్ చైర్మన్ లక్ష్మి నర్సయ్య, ఏడీఓ ఎం.సాయికుమార్, ఆలేరు గుండాల క్లస్టర్ డైరెక్టర్ చిందం ప్రకాష్, ఏపీజీవీబీ మేనేజర్ చైతన్య, మోత్కూరు ఎన్‌డీసీసీబీ మేనేజర్ అమరేందర్‌రెడ్డి, సభ్యులు బిట్ల ఉమారాణి, రవి, సోమయ్య, కృష్ణహరి, ఉప్పలయ్య, నర్సమ్మ, సత్యనారాయణ, రమేష్, గోపాల్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ తాండ్ర అమరావతి

అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

భువనగిరిటౌన్ : అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు బూర్గు స్వప్న, సీహెచ్ రమకుమారి అన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె శుక్రవారం కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇస్తున్న వేతనాలు ఆఫీస్‌లకు తిరగడానికే సరిపోవడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరిని వీడనాడి న్యాయమైన తమ డిమాండ్లను పరిష్కారించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు ఆదిమూలం నందీశ్వర్, డీవైఎఫ్‌ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేశం పాల్గొన్నారు.



దీక్షలో పాల్గొన్న అంగన్‌వాడీలు

రైతు సంక్షేమమే పీఏసీఎస్ ధ్యేయం



మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు

అడ్డగూడూరు : రైతు సంక్షేమమే పీఏసీఎస్ ధ్యేయమని పీఏసీఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పీఏసీఎస్ మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలలోను తీసుకున్న రైతులు క్రాఫ్‌లోన్‌గా మార్చుకోవాలన్నారు. సంఘం ద్వారా 1377 మంది రైతులకు రుణాలు అందజేసినట్లు తెలిపారు. తీసుకున్న రుణాలకు వడ్డీ చెల్లించి రెన్యూవల్ చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ చేడే చంద్రయ్య, డైరెక్టర్లు బైరెడ్డి అశోక్ రెడ్డి, పోగుల నర్సిరెడ్డి, కడారి శ్రీశైలం భిక్షం , నిరంజన్‌రెడ్డి, పండుగ నర్సిహ, బాలెంల ఎల్లమ్మ, సీఈఓ వెంకటేశ్వర్లు, సిబ్బంది శౌరమ్మ, రవి పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి


వలిగొండ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎంపీపీ నూతి రమేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అండర్ – 17 బాల బాలికల మండల స్థాయి క్రీడోత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, పోటీతత్వంతో పాటు స్నేహభావం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్,ఎంపీటీసీ పల్సం రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుంకోజు భాస్కర్, వ్యాయామ ఉపాధ్యాయులు చండీదాస్, మల్లేశం, స్వామిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని జలాల్‌పూర్ జెడ్పీ హై స్కూల్‌లో జరుగుతున్న మండల స్థాయి క్రీడా పోటీలు శుక్రవారం ముగిశాయి. క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి బహుమతులు, ప్రశంస పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సంగిశెటి వెంకటేష్, హెడ్మాస్టర్ పెండెం నాగార్జున,ఉపాధ్యాయ బృందం సునీత, నర్సింహ, చంద్రమౌళి, ఉపేంద్ర, కవిత, మహేష్, మహేష్, అశోక్, శోభ రాణి పాల్గొన్నారు.

కొనసాగుతున్న గణేశ్ నవరాత్రోత్సవాలు

జిల్లా వ్యాప్తంగా గణేశ్ నవరాత్రోత్సవాలు కొనసాగుతున్నాయి. వేడుకల్లో భాగంగా శుక్రవారం పలు గణపతి మండల వద్ద సామూహిక కుంకుమార్చన, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



రామన్నపేట: ఇంద్రపాలనగరంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



భువనగిరి: ఆర్బీనగర్‌లో అన్నదానం చేస్తున్న తంగళ్లపల్లి రవికుమార్



ఆత్మకూరు(ఎం): సింగారంలో..



చౌటుప్పల్ : కుంకుమార్చన చేస్తున్న మహిళలు



భువనగిరి : రామభక్త మండలి ఆధ్వర్యంలో..

సమాజ సేవలో భాగస్వాములు కావాలి

తుర్కపల్లి: ప్రతిఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యామ్ సుందర్‌రావు అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ యువ మోర్చా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర క్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం ఒకరి ప్రాణాలు నిలబెట్టడంతో సమానమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్, సుదగాని హరిశంకర్‌గౌడ్, వట్టిపల్లి శ్రీనివాస్, పల్లేపాటి సత్యనారాయణ, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవుల నరేందర్, కొక్కొండ లక్ష్మీనారాయణ, సర్పంచ్ పడాల వనితశ్రీనివాస్, బీజేవైయం జిల్లా అధ్యక్షులు ఏలూరు శ్యామ్, జిల్లా అధికార ప్రతినిధి డొంకెన రాజుగౌడ్, ప్రశాంత్, ఆంజనేయులు, నరేందర్, రాగుల శేఖర్, ప్రవీన్, పాండు, శ్రీనివాస్, భాను, కార్తీక్, వేణు పాల్గొన్నారు.



వలిగొండ : రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న పీవీ శ్యామ్‌సుందర్‌రావు

బీజేవైఎం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

వలిగొండ : మండలకేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేవైఎం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని శుక్రవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యామ్ సుందర్ రావు ప్రారంభించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని మూసీ పరివాహక ప్రాంతంలోని గొలుసుకట్టు చెరువులను గోదావరి జలాలతో నింపాలని డిప్యూటీ తహసీల్దార్ పల్లవి రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

బీజేపీలో చేరికలు

మండలంలోని ఆరూర్ గ్రామానికి చెందని పలువురు గౌడ సంఘం నాయకులు శుక్రవారం బీజేపీ రాష్ట్ర నాయకుడు సీ ఎస్ రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఏలే చంద్ర శేఖర్, ఏలూరు శ్యామ్, నాగెల్లి సుధాకర్, చందా మహేందర్, లింగ స్వామి, దంతూరి సత్తయ్య, పిట్టల అశోక్, నకిరేకంటి మొగులయ్య, రాచకొండ కృష్ణ, సీల్లోజు శ్రీరాములు, కణతాల అశోక్ రెడ్డి,రాసా వెంకట్, బచ్చు శ్రీనివాస్, దోగిపర్తి సంతోష్ ,సుదర్శన్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ గెలుపును అడ్డుకోలేరు

బొమ్మలరామారం : ఎన్ని శక్తులు ఏకమైన బీఆర్‌ఎస్ గెలుపును అడ్డుకోలేరని టెస్కాబ్ వైస్ చైర్మన్, ఉమ్మడి నల్లగొండ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. మండలానికి చెందిన పలువురు నాయకులు శుక్రవారం ఆయన సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ బీఆర్‌ఎస్ నాయకులు స్వయం ప్రభ, ఈద వెంకటేష్, కొరిపల్లి భాస్కర్, మునిగడప రాజు, వెంకటేష్,గడ్డం శివకుమార్, సాయి కిరణ్,భాను ప్రకాష్, దుర్గపతి, వెంకటేష్, ఓం ప్రకాష్ పాల్గొన్నారు.

పెంచిన వేతనాలు చెల్లించాలి



సమ్మె నోటీసులు అందజేస్తున్న సీఐటీయూ జిల్లా నాయకుడు రమేష్

ఆలేరురూరల్ : మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలను చెల్లించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు మొరిగాడి రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో సిబ్బందికి తమ సమస్యలను అమలు చేయాలని కోరుతూ సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 28 నుంచి నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు తెలిపారు. సమ్మెలోమధ్యాహ్న భోజన కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యశోధ, రమ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

రామన్నపేట : బీజేపీ జిల్లా కార్యదర్శి పదవికి రాజీనామా చేసిన గర్దాసు సురేష్ శుక్రవారం ఢిల్లీలో ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఎంపీ ఆయనకు కాంగ్రెస్ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్‌పార్టీ విజయం కోసం కష్టపడి పనిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు ఆడెపు సంజీవ రెడ్డి, నల్ల వెంకట్‌రెడ్డి ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

వలిగొండ : మండలంలోని నాగారం గ్రామానికి చెందిన బండ అంజయ్య, జంగమ్మలు ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను శుక్రవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పరామర్శించారు. వారి కుటుంబానికి రూ.1లక్ష ఆర్థికసాయం అందజేశారు. అ అనారోగ్యంతో మృతిచెందిన తుర్కపెల్లి సురేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నూతి రమేష్, పైళ్ల రాజవర్ధన్ రెడ్డి, సురకంటి వెంకట్ రెడ్డి, గూడూరు శివకాంత్ రెడ్డి, పలుసం రమేష్, మొగుళ్ల శ్రీనివాస్, బోళ్ల శ్రీనివాస్,ఎమ్మె లింగస్వామి, కంకల కిష్టయ్య పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మండల పరిధిలోని నేలపట్ల గ్రామానికి చెందిన చేనేత కళాకారుడు గుర్రం శ్రీధర్ గురువారం రాత్రి గుండెపోటుతో మృతిచెందాడు. మృతుడి కుటుంబ సభ్యులను గ్రామ చేనేత సహకార సంఘం అధ్యక్షుడు, డీసీసీబీ మాజీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్ గురువారం పరామర్శించి రూ. 50వేల చెక్కును అందజేశారు. ఆయన వెంట ఎంపీటీసీ తడక పారిజాతమోహన్, మాజీ సర్పంచ్ రామాంజనేయులు, చేనేత సంఘం ప్రతినిధులు గుర్రం కృష్ణ, యాదగిరి, రాములు, సక్కుభాయ్, జయమ్మ, తదితరులు ఉన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం : ప్రభుత్వ విప్

తుర్కపల్లి : బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలంలోని దయ్యబండతండా, కోనాపూర్‌లో రూ.4 లక్షలతో మహిళా భవనం, ఎస్‌డీఎఫ్ నిధులు రూ. 19 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని రంగాల్లో అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం ముందు వరసలో నిలిచిందని అన్నారు. అనంతరం వెంకటాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతికి వద్ద సర్పంచ్ కల్లూరి ప్రభాకర్‌రెడ్డి అధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్ లలితాశ్రీనివాస్, జెడ్పీ వైస్ చైర్మన్ బీకునాయక్, ఎంపీటీసీ పలుగుల నవీన్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్ నర్సింహారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు రహెమత్‌షరీఫ్, నాయకులు తలారి శ్రీనివాస్, కరుణాకర్‌రెడ్డి, బద్దూనాయక్, యాకుబ్, సత్తయ్య, భాస్కర్‌నాయక్, మహేందర్‌నాయక్ పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

భూదాన్‌పోచంపల్లి : మహిళలు తమకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వావలంబన సాధించాలని స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ డైరెక్టర్ పీఎస్ఎస్‌ఆర్ లక్ష్మి అన్నారు. శుక్రవారం సంస్థలో బ్యూటీషియన్ కోర్సు పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా స్వయం ఉపాధి రంగంలో రాణించడానికి సంస్థ అనేక కోర్సులను ప్రవేశపెట్టిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఫ్యాకల్టీ విజయలక్ష్మి, చక్రవర్తి ఉన్నారు.

ప్రభుత్వ భూములు కాపాడాలని ధర్నా

గుండాల : మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 168లో గల ప్రభుత్వ భూములకు హద్దు రాళ్లు ఏర్పాటు చేసి కాపాడాలని కోరుతూ శుక్రవారం మండల తహసీల్ కార్యాలయం ఎదుట భూపోరాట కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు మాట్లాడుతూ 168 సర్వే నెంబర్‌లోని ప్రభుత్వ భూమిని భూమి లేని నిరుపేదలకు పంచాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఎన్నికల ముందు పేదలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. గుండాలలో 15ఏళ్లుగా సేద్యం చేసుకుంటున్న వారికే ఆ భూమి పంచాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్నెపర్తి నర్సమ్మ, శోభ, అనిత, సైదమ్మ, భాగ్యమ్మ, లక్ష్మి, ముత్యాలు, అనసూర్య, జ్యోతి, రేణుక, రామలక్ష్మి, శంకరమ్మ, స్వప్న పాల్గొన్నారు.

కవితను కలిసిన శంకరమ్మ



కవితతో శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ

మోత్కూరు : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను శుక్రవారం హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో కాసోజు శ్రీకాంతాచారి తల్లి కాసోజు శంకరమ్మ కలిశారు. పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి కృషి చేసినందుకు శుభాకాంక్షలు తెలిపారు.

పెండింగ్ స్కాలర్ షిప్‌లు విడుదల చేయాలి

భువనగిరిటౌన్ : పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కల్లూరి మల్లేశం అన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని చేపట్టిన దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. సకాలంలో ప్రభుత్వం స్కాలర్‌షిపులు విడుదల చేయకపోవడంతో పేద విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీక్షకు కళాశాల లెక్చరర్స్, ప్రజా సంఘాల నాయకులు, ప్రైవేటు జూనియర్ కళాశాలల జిల్లా అసోసియేషన్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు లావుడియా రాజు, జిల్లా కమిటీ సభ్యులు ఈర్ల రాహుల్, మేకల జలంధర్ ఎస్‌ఎఫ్‌ఐ వివిధ మండలాల నాయకులు బుగ్గ ఉదయ్ కిరణ్, గోల్కొండ సతీష్, భవాని శంకర్, పెరుపొంగ ఆకాష్, మణిదీప్‌కాంత్, గైని సందీప్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతి ఇవ్వాలని వినతి

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని బస్వలింగేశ్వరకాలనీలో ఇల్లు నిర్మించుకోవడానికి అనుమతులు ఇవ్వాలని కోరుతూ శుక్రవారం లబ్ధిదారులు తహసీల్దార్ వీరాబాయికి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు గునిగంటి రమేష్, మెరుగు యతినందం, పోతగల్ల దానయ్య, మెరుగు శశికళ, యాదగిరి, కూరపాటి బాబు, వలందాస్ లక్ష్మీనారాయణ, జింకల స్వరూప, గౌరిగె పుష్ప, చెక్క హంసమ్మ, పానమోని సహదేవ్, జంగయ్య, వనం రాందాస్, సుశీల, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డ్ నిర్మాణ పనుల పరిశీలన

బీబీనగర్: మండలంలోని గూడూరు గ్రామ పరిధిలో కొనసాగుతున్న మోడల్ మార్కెట్ యార్డ్ నిర్మాణ పనులను శుక్రవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు అమరేందర్, గ్రంథాలయ చైర్మన్ అమరేందర్‌లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

నిమజ్జనానికి ఏర్పాట్లు

యాదగిరిగుట్ట: గణేశ్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా, కమిషనర్ బాలకృష్ణ అన్నారు. శుక్రవారం చాకలి గిద్దె వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్య తీసుకుంటున్నామన్నారు. భారీ విగ్రహాలు నిమజ్జనానికి భారీ క్రేన్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు.